మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
TGBIL/25/A0512
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం
6 ఫిబ్రవరి 2026
పేజీలు : 4
@mvaartanews
www.mivaartanews.com

నూతన పంచాయతీ కార్యాలయాల నిర్మాణాలు పూర్తయ్యేనా?

– నిధులు కొరతతో అసంపూర్తి పూర్తి పనులు.

కారేపల్లి ఫిబ్రవరి 05 మీ వార్త ప్రతినిధి:

సింగరేణి మండలంలో నూతనంగా గ్రామ పంచాయతీల నిర్మాణాలు చేపట్టి నెలలు దాటుతున్న ఇప్పటివరకు పూర్తి కాకపోవడంతో నేడు నిర్మాణాలలో పిచ్చి మొక్కలు మొలచి నిరుపయోగంగా మారాయి. నూతన పంచాయతీ కార్యాలయాల నిర్మాణాలు పూర్తవుతాయా అనే సందేహం వస్తుంది. సంబంధిత కాంట్రాక్టర్లు మాత్రం మాకు నిధులు విడుదల చేస్తే వాటిని పూర్తి చేస్తామని పలువురు తెలుపుతున్నారు.గ్రామ పాలనలో కీలకమైన గ్రామ పంచాయతీలకు సొంత భవనాలు లేక ఇబ్బందులు తప్పడం లేదు. ఇటీవల ప్రభుత్వ ఆదేశానుసారం గ్రామపంచాయతీ కార్యాలయాలు అద్దె భవనాలలో కొనసాగించవద్దని ఆయా పంచాయతీలలో పాఠశాలలో ఇతర శాఖల కార్యాలయాలు ఖాళీగా ఉంటే వాటిలో మార్చాలని ఆదేశించారు. ప్రస్తుతం కొన్ని గ్రామపంచాయతీ కార్యాలయాలు పాఠశాలలో నిర్వహిస్తున్నారు.సింగరేణి మండలంలో 41గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వాటిలో 23 పంచాయతీలకు శాశ్వత కార్యాలయాలు ఉన్నాయి.
ప్రారంభమైన పంచాయితీలు కార్యాలయాలు నిర్మాణంలో ఉన్న కూడా ఇప్పటివరకు నిధులు విడుదల కాకపోవడం తో సంబంధిత కాంట్రాక్టర్లు నిర్మాణ పనులు నత్త నడిపిన కొనసాగుతున్నాయి.గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి గతంలో బీఆర్ఎస్ సర్కారు రూ.20 లక్షల చొప్పున నిధులు మంజూరు చేసింది. ఆయా గ్రామాల్లో పనులను ప్రారంభించారు. మండలంలో 2022-23

సంవత్సరంలో 16 గ్రామపంచాయతీలకు నూతన భవన నిర్మాణాలకు నిధులు మంజూరు అయ్యాయి. వాటిలోబజ్జ తండా పాత కమలాపురం గాదెపాడు గ్రామపంచాయతీ కార్యాలయాలు పూర్తయి ప్రస్తుతం పనిచేస్తున్నాయి. ఇప్పటివరకు పూర్తయిన నిర్మాణాలకు సంబంధిత కాంట్రాక్టర్లకు నిధులు విడుదల కాలేదు. అయితే గుట్ట కింద గుంపు గాదపాడు మోట్లగూడెం కార్యాలయాలు ఫినిషింగ్ స్టేజ్ లో ఉండగా చిన్నమడెం పల్లి గుంపల్లిగూడెం రావోజి తండా ఎర్రబోడు రూప్ లేయిడ్ పూర్తయ్యాయి. కాగా మంగలి తండా గేట్ రేలకాయలపల్లి రూప్ లెవెల్ పూర్తయ్యాయి. అసంపూర్తి నిర్మాణాలలో ఒకటైన మంగళ్ తండా గ్రామపంచాయతీ అన్న నిర్మాణ కార్యాలయం గదులలో చెట్లు మొలిచి అధ్వానంగా మారింది. నిర్మాణంలో ఉన్న పంచాయతీ కార్యాలయాల వద్ద పశువులను కట్టివేస్తున్నారు. పంచాయతీల భవన నిర్మాణ పనులు అసంపూర్తిగా ఆగిపోవడంతో అధికారులతో పాటు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయమై సింగరేణి మండలం లో బుధవారం ఐటీడీఏ పీవో పర్యటించగా అసంపూర్తి కార్యాలయాల విషయమై ప్రస్తావించగా స్థానిక సంస్థలకు సంబంధించి రెండు సంవత్సరాలుగా పాలకవర్గాలు లేకపోవడం వల్ల నిధులు విడుదల కావడంలో జాప్యమైందన్నారు ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తయ్యాయని మార్చి నెల ఆఖరి వరకు నిధులు విడుదల అవుతాయని తెలిపారు.కొత్త భవనాల నిర్మాణం పూర్తయితే గ్రామ స్థాయి పరిపాలన, డిజిటల్ సేవలు మెరుగుపడే అవకాశం ఉంది..

పదేళ్లు పత్తాలేరు.. ఇప్పుడొచ్చి దండాలు పెడుతున్నారా?"

- పేదోళ్లకు రేషన్ కార్డు ఇవ్వనోళ్ళు.. ఓట్లడిగేందుకు ఏ ముఖం పెట్టుకొస్తున్నారు?
- మిమ్మల్ని ముంచింది 'కారు' సర్కారు.. గట్టెక్కించేది 'హస్తం' ప్రభుత్వమే!
- ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రచార హోరులో గులాబీ నేతలపై మంత్రి పొంగులేటి నిప్పులు!

ఏదులాపురం ఫిబ్రవరి 05 మీ వార్త ఆర్ సి:

ఏదులాపురం మున్సిపాలిటీ : "పదేళ్ల పాటు ప్రజలను గాలికొదిలేసి.. ఇవాళ ఎన్నికలు రాగానే దండాలు పెట్టుకుంటూ వస్తున్న నాయకులను నమ్ముదామా? పేదోడికి ఓ రేషన్ కార్డు ఇవ్వడానికి మనసు రాని వాళ్లకు మళ్లీ ఓట్లు వేయాలా?" అంటూ తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గులాబీ నేతలపై విరుచుకుపడ్డారు. సోమవారం ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 2, 22, 23, 24, 26,

27వ వార్డుల్లో నిర్వహించిన రోడ్ షోల్లో ఆయన ప్రసంగం ఆద్యంతం వాడివేడిగా సాగింది. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఏ సంక్షేమం అర్హుల దరిచేరకుండా వారిని నమ్మించి మోసం చేసిన ఘనత ముమ్మాటికీ వారిదేనని ఎద్దేవా చేశారు. ఇప్పుడు తాము చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక విషప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. గాలి మోటార్ల నాయకులకు.. గల్లీ కష్టాలేం తెలుసు గత ప్రభుత్వ తీరుపై పొంగులేటి తనదైన శైలిలో సెటైర్లు వేశారు. "నాడు ఫామ్ హౌస్‌లకే పరిమితమై, గాలి మోటార్లలో తిరిగిన నాయకులకు.. ఈ గల్లీల్లో డ్రైనేజీలు పొంగుతుంటే, ఇళ్లు మునుగుతుంటే ఏనాడైనా కనిపించాయా? అని నిలదీశారు. రాజీవ్ గృహకల్ప వాసులు ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోని వారు, ఇవాళ ఎన్నికల కోసం కొత్త నాటకాలు ఆడుతున్నారని ఎద్దేవా చేశారు. తాము అధికారంలోకి రాగానే అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డులు ఇచ్చి ఆకలి తీర్చామని, అది కాంగ్రెస్ మార్కు పాలన అని చెప్పారు.ముంపు కష్టాలకు రిటైనింగ్' చెక్ మాట ఇస్తే మడమ తిప్పే అలవాటు తనకు లేదన్నారు.జూన్ కల్లా కరకట్ట పూర్తి చేసి మీ ముంపు కష్టాలు తీర్చి తీరుతా" అని మంత్రి మరోమారు హామీ ఇచ్చారు. రూ. 690 కోట్లతో నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ ఏదులాపురానికి రక్షణ కవచంలా మారుతుందని, రాజీవ్ గృహకల్ప ఇళ్లకు కొత్త హంగులు అద్దడంతో పాటు ప్రతి ఇంటికీ నల్లా నీరు ఇచ్చే బాధ్యత తనదని భరోసా ఇచ్చారు. ఇప్పటికే మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో కలిపి సుమారు రూ.308 కోట్లతో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయని, ఏదులాపురాన్ని రాష్ట్రానికే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. అభివృద్ధి కావాలంటే హస్తం గుర్తుకే ఓటేయాలని, కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని పొంగులేటి పిలుపునిచ్చారు..

గ్రామీణ విద్యార్థులకు డిఎన్ఆర్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ గొప్ప చేయూత

– జడ్పీఎస్ వెంకటాపురంలో పదవ తరగతి విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ

వెంకటాపురం ఫిబ్రవరి 05 మీ వార్త ప్రతినిధి:

గ్రామీణ ప్రాంత విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసే దిశగా డిఎన్ఆర్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ మరో అభినందనీయ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. స్థానిక వెంకటాపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జడ్పీహెచ్ఎస్) లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేసింది.రాబోయే వార్షిక పరీక్షల్లో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ట్రస్ట్ నిర్వహించింది. ఈ సందర్భంగా మొత్తం 137 మంది పదవ తరగతి విద్యార్థులకు, ఒక్కొక్కరికి సుమారు రూ.2800 విలువైన స్టడీ మెటీరియల్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీవివి. సత్యనారాయణ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, నాణ్యమైన విద్యా సామగ్రిని ఉచితంగా అందించిన

డిఎన్ఆర్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ నిర్వాహకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ మెటీరియల్ పరీక్షల సమయంలో విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ, "పేద మరియు మధ్యతరగతి విద్యార్థులకు విద్య అందించడమే మా ట్రస్ట్ ముఖ్య లక్ష్యం. పదవ తరగతి విద్యార్థుల జీవితంలో కీలకమైన దశ. సరైన వనరుల లేమితో ఏ విద్యార్థి వెనుకబడకూడదనే ఉద్దేశంతో ఈ స్టడీ మెటీరియల్ పంపిణీ చేశాం. భవిష్యత్తులో కూడా ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతాం" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి. శ్రీనివాస్, జై సుజాత, బి. జయరాం, గంగా, చెల్లెమ్మ, సిహెచ్. శేష నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. స్టడీ మెటీరియల్ అందుకున్న విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తూ ట్రస్ట్‌కు కృతజ్ఞతలు తెలిపారు..

కుట్రతోనే ప్రధాని సీటును కాంగ్రెస్ ఎంపీలు చుట్టుముట్టారు



న్యూఢిల్లీ: కాంగ్రెస్ ఎంపీలు కుట్రతోనే ప్రధాని మోదీ సీటును చుట్టుముట్టారని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఆరోపించారు. అందుకే ఆయన భద్రత దృష్ట్యా సభకు రావద్దని ప్రధానికి సలహా ఇచ్చానని చెప్పారు. దీంతో ప్రసంగాన్ని మోదీ రద్దు చేసుకున్నారని అన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాల తీర్మానంపై ప్రధాని మోదీ లోక్‌సభలో బుధవారం ప్రసంగించాల్సి ఉన్నది. అయితే దీనికి ముందు సభలో గందరగోళం చెలరేగింది. ప్రతిపక్షాలకు చెందిన మహిళా ఎంపీలు ప్రధాని సీటు ముందు నిల్చొని నిరసన తెలిపారు. ఈ గందరగోళం నేపథ్యంలో లోక్‌సభ వాయిదా పడింది. కాగా, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఈ సంఘటనపై సభలో గురువారం ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష ఎంపీలు తన చైర్‌ను చుట్టుముట్టి దురుసుగా ప్రవర్తించినట్లు ఆరోపించారు. ప్రధాని ప్రసంగ సమయంలో కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్ష ఎంపీలు గందరగోళం సృష్టించడానికి ప్రయత్నించవచ్చని తనకు ముందే సమాచారం ఉన్నట్లు తెలిపారు. 'కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు సభ్యులు ప్రధానమంత్రి సీటు వద్దకు వెళ్లి ఊహించని సంఘటనకు పాల్పడవచ్చని నాకు విశ్వసనీయ సమాచారం అందింది. అలాంటి సంఘటన జరిగి ఉంటే, అది దేశ గౌరవానికి తీవ్ర నష్టం కలిగించి ఉండేది. అందుకే ప్రధానమంత్రిని పార్లమెంటుకు రావద్దని నేను కోరా' అని అన్నారు. మరోవైపు రాజకీయ విభేదాలను స్పీకర్ కార్యాలయం వరకు తీసుకురావడం ఈ సభ సంప్రదాయం కాదని స్పీకర్ ఓం బిర్లా తెలిపారు. లోక్‌సభలో బుధవారం జరిగిన సంఘటన పార్లమెంటు చరిత్రలో ఒక మాయని మచ్చ అని అన్నారు.

పౌష్టికాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం.

కారేపల్లి ఫిబ్రవరి 05 మీ వార్త ప్రతినిధి

:గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యం కలిగి ఉంటారని రావోజీ తండా సర్పంచ్ బి. బాలు నాయక్ అన్నారు. సింగరేణి మండలం రావోజీ తండ గ్రామపంచాయతీలోని అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడి లెవెల్ మానటరింగ్ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, అంగన్వాడీ సెంటర్ నుండి, ఇచ్చే పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలని, వారు చెప్పిన విధంగా సలహాలను పాటిస్తే ఆరోగ్యవంతంగా ఉంటారని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారుల సంరక్షణకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్, అంగన్వాడి టీచర్ బిందు శ్రీ, కృష్ణవేణి, ఆశా కార్యకర్త సుజాత, తల్లులు, గర్భిణీలు, పాల్గొన్నారు..

పార్టీ అభివృద్ధి కోసం బీఎస్పీ నాయకత్వం మరింత ఐక్యతతో కృషి చేయాలి

- బి ఎస్ పి లో పలువురు చేరికలు
- కొండా చరణ్ బీఎస్పీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు

చర్ల జనవరి 05 మీ వార్త ప్రతినిధి:

చర్ల మండలంలో బిఎస్పి పార్టీ మండల కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షులు పాయల మోహన్ రావు ఆధ్వర్యంలో బి ఎస్ పి భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు పడిగల వెంకట్ సమక్షంలో ఉప్పరిగూడెం పంచాయతీకి చెందిన చాపా భాస్కర్, ధ్రువ నరసింహారావు,కణితి లక్ష్మణ్, చర్ల నివాసి శ్రీమతి చిటిమల్ల సుజాత లను భద్రాచలం అసెంబ్లీ అధ్యక్షుడు కొండా చరణ్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వీరు పార్టీలోకి రావడం బహుజన చైతన్యానికి నిదర్శనమని అన్నారు వీరికి పార్టీ నిరంతరం అండగా ఉంటుందని తెలిపారు. వీరి చేరిక బహుజన ఉద్యమానికి పార్టీ అభివృద్ధికి దోహదపడుతుందని ఈ చేరికలకి కృషి చేసిన పార్టీ మండల అధ్యక్షులు పాయల మోహన్ నీ అభినందించారు నియోజకవర్గ వ్యాప్తంగా బీఎస్పీ నాయకత్వం పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేయాలని పిలుపునిచ్చారు భవిష్యత్తు బహుజన ఉద్యమాన్నిదేనని రానున్నది బహుజన రాజ్యమేనని భీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు...

సుచిన్ ఇండియా సి.వి. రామన్ నిర్వహించిన 33వ ఒలింపియాడ్ పరీక్షలో త్రివేణి స్కూల్ విద్యార్థినికి జిల్లా ప్రథమ స్థానం

సత్తుపల్లి ఫిబ్రవరి 05 మీ వార్త ఆర్ సి:

సుచిన్ ఇండియా సి.వి. రామన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన 33వ ఒలింపియాడ్ పరీక్షల్లో సత్తుపల్లి త్రివేణి స్కూల్ సత్తుపల్లి బ్రాంచ్ కు చెందిన 9వ తరగతి విద్యార్థిని వై. కావ్య జిల్లా ప్రథమ స్థానం సాధించి యంగ్ జీనియస్ అవార్డును అందుకుంది.ఈ ఘన విజయాన్ని సాధించిన కావ్యను పాఠశాల ప్రిన్సిపాల్ ఎం. సారిత , క్యాంపస్ ఇన్‌చార్జ్ వంశీ , అకాడెమిక్ ఇన్‌చార్జ్ పవన్ హృదయపూర్వకంగా అభినందించారు. అలాగే పాఠశాల మేనేజ్‌మెంట్ డైరెక్టర్ జి. వీరేంద్ర చౌదరి , సీఆర్వో మురళీ కృష్ణ, కూడా కావ్యకు శుభాకాంక్షలు తెలియజేశారు.కావ్య సాధించిన ఈ విజయంపై ఆమె తల్లిదండ్రులు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తూ, పాఠశాల ఉపాధ్యాయుల ప్రోత్సాహం, సహకారమే ఈ ఫలితానికి కారణమని తెలిపారు. త్రివేణి స్కూల్ విద్యార్థులు ఇలాంటి ప్రతిభతో మరిన్ని విజయాలు సాధించాలని యాజమాన్యం ఆకాంక్షించింది..

మానవత్వం చాటుకున్న మిట్టగూడెం సర్పంచ్

- మృతురాలు కుటుంబానికి దశదినకర్మల నిమిత్తం 50 కేజీల బియ్యం అందజేసిన సర్పంచ్ జిమ్మ ఝాన్సీ-జంపయ్య.

అశ్వాపురం ఫిబ్రవరి 05 మీ వార్త ప్రతినిధి:అశ్వాపురం మండలం కళ్యాణపురం గ్రామపంచాయతీలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన షేక్ రబియా బేగం గారి కుటుంబాన్ని మిట్టగూడెం సర్పంచ్ జిమ్మ ఝాన్సీ - జంపయ్య పరామర్శించారు. గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో రబియా బేగం చనిపోయిన విషయం తెలిసి, గురువారం వారి కుటుంబాన్ని పరామర్శించి దశదినకర్మలకు 50 కేజీల బియ్యం అందజేసి మీకు ఎటువంటి ఆపద వచ్చిన మీకు తోడు నేను ఉంటానని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

నాలుగు కొత్త కార్మిక కోడ్ లు అమలు... ప్రాంతీయ పీఎఫ్ కమీషనర్ శ్రీనివాస్

ఖమ్మం ఫిబ్రవరి 05 మీ వార్త ప్రతినిధి:

2025 నవంబర్ 21 నుంచి నాలుగు కొత్త కార్మిక కోడ్ లు అమలు లోకి వచ్చాయని ప్రాంతీయ పీఎఫ్ కమీషనర్ వై.డి. శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను ఏకీకృతం చేసి, నాలుగు సమగ్ర కార్మిక కోడ్ లను అమలులోకి తీసుకువచ్చిందని అన్నారు. వేతనాల కోడ్ 2019, పారిశ్రామిక సంబంధాల కోడ్ 2020, సామాజిక భద్రత కోడ్ 2020, వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం, పని ప్రదేశ పరిస్థితుల కోడ్ 2020 లను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త లేబర్ కోడ్స్ ప్రకారం ఈపిఎఫ్ వేతనాల నిర్వచనం ఏకరీతిగా అమలులోకి వచ్చిందని అన్నారు. వేతనాలు అంటే బేసిక్ పే, డియర్నెస్ అలవెన్స్ , రిటైనింగ్ అలవెన్స్ కలిపి తీసుకోవాలనీ, హౌస్ రెంట్ అలవెన్స్ , బోనస్, ఓవరైమ్ అలవెన్స్, కన్వేయెన్స్ అలవెన్స్, కమీషన్, ఇతర సౌకర్యాల విలువలను వేతనాల నుండి మినహాయించాలని తెలిపారు. అయితే ఈ మినహాయింపులు మొత్తం వేతనంలో 50 శాతం కంటే ఎక్కువైతే, అదనపు భాగాన్ని తిరిగి వేతనాల నిర్వచనంలో కలపాలని అన్నారు. నూతన విధానాల వల్ల ఈపిఎఫ్ కాంట్రిబ్యూషన్ బేస్ పెరుగుతుందని, ఉద్యోగులకు పిఎఫ్ డిడక్షన్ ఎక్కువైనా, రిటైర్మెంట్ సేవింగ్స్ పెరుగుతాయని , యజమానులకు కాంప్లయెన్స్ స్పష్టత వస్తుందని, వేతనాలను కృత్రిమంగా తగ్గించడం కష్టమవుతుందని, ఈ మార్పులు ఉద్యోగుల భవిష్యత్ భద్రతను బలోపేతం చేస్తాయని అన్నారు.ఈ కార్మిక కోడ్ లు ఆత్మనిర్భర్ భారత్ లక్ష్య సాధనలో కీలక పాత్ర పోషిస్తాయని, కార్మికుల సంక్షేమం, వ్యాపార సౌలభ్యం మధ్య సమతుల్యతను కాపాడుతూ దేశ ఆర్థికాభివృద్ధికి తోడ్పడతాయని, ఈ కోడ్ ల క్రింద లభించే ప్రయోజనాలను వినియోగించుకోవాలని యజమానులకు, ఉద్యోగులకు వై.డి. శ్రీనివాస్ ఆ ప్రకటనలో సూచించారు..

తాల్ పేరు వంతెన సైడ్ డ్రైనేజీ యొక్క భాగాలు అస్తవ్యస్తంగా అధికారులు స్పందించాలని

- సీపీఎం పార్టీ మండల కార్యదర్శి మచ్చ రామారావు

చర్ల జనవరి 05 మీ వార్త ప్రతినిధి:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని తేగడ గ్రామం తాళి పేరు వంతేన మీద 10 సంవత్సరాల క్రితమే బ్రిడ్జిని నిర్మించి ఉన్నారు అయినా సైడు డ్రైనేజీ కూడా ఉంది కానీ ప్రతిరోజు వేలాదిగా ప్రజలు అలాగే లక్షలాదిగా ఇసుక లారీలు తిరుగుతున్నాయి అయినా కానీ బ్రిడ్జి వ్యవస్థను వాటి పనులను ఎవరు పట్టించుకునే పరిస్థితి లేదు దీనివలన ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు అలాగే మహాశివరాత్రి వస్తున్న వేల కూడా బ్రిడ్జి పనులు నిర్లక్ష్యంగా చేస్తున్నారని అధికారులపై మండిపడ్డారు అలాగే శివరాత్రి కొచ్చే భక్తులు ప్రజలు ప్రమాదానికి గురవుతారని చెప్తున్నారు అధికారులపై బ్రిడ్జిపై ఉన్నటువంటి సైడ్ డ్రైనేజీ వర్కులను పట్టించుకోకు పోతే దీనికి సిపిఎం పార్టీ ధర్నాల నిర్వహిస్తామని పోరాటాల చెయ్యడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు అలాగే భద్రాచలం నుంచి వెంకటాపురం వరకు హెవీ రోడ్డు లైన్ వేయాలని కోరారు ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత నుంచి దశలవారీగా పోరాటం చేస్తున్నాం అయినా కానీ ఎవరు పట్టించుకునే పరిస్థితి లేదు భద్రాచలం నుంచి రోడ్డు నిర్మాణం జరగాలని ఎన్నో పోరాటాలు చేస్తున్నావ్ అయినా కానీ ఈ ప్రభుత్వం వినట్లేదు అధికారులు వినట్లేదు ఇక్కడి నుంచి కోట్లలో ఆదాయం పోతుంది ఇసుక రాంపులు పేరుమీద కోట్లలో ఆదాయం వచ్చినా గాని రోడ్లు మట్టిగా సరిగ్గా ఉండటం లేదు ఎందరో ప్రాణాలు పోయిన ఎన్నో ప్రమాదాలు జరుగుతున్న గాని ఒక లోకల్ ఎమ్మెల్యేకు పట్టింపు లేదు లోకల్ ఒక మంత్రి గారికి కూడా పట్టింపు లేదు కోట్లు కోట్లు మింగినా సరే సరైన రహదారి గానీ రోడ్లు లేదు వాటిని పట్టించుకునే వారు లేరు ఇకనైనా ఈ తీరును మార్చుకొని రోడ్డు నిర్మాణం జరగాలి బ్రిడ్జిలోనున్న సమస్యను పరిష్కరించాలని అని అంటున్నాం లేనిపక్షంలో మా పార్టీ పోరాటాన్ని చేయడానికి సిద్ధపడతామని అధికారుల దృష్టికి తీసుకెళ్తూ హెచ్చరిస్తున్నామ్ మా పార్టీ దశలవారుగా పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామ్.

రేజర్ల గ్రామంలో నాలుగో రోజు శీతాకాల ప్రత్యేక శిబిరం

సత్తుపల్లి ఫిబ్రవరి 05 మీ వార్త ఆర్ సి

:రేజర్ల గ్రామంలో జెవిఆర్ ప్రభుత్వ కళాశాల, సత్తుపల్లి ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో నాలుగో రోజు శీతాకాలపు శిబిరంలో నర్సరీలో వాలంటీర్లు వారి వంతు సహకారాన్ని అందించారు. మట్టి జల్లించడం, ఎరువు కలిపి నర్సరీ బ్యాగులు నింపటం వంటివి చేశారు. మరియు వాటర్ ట్యాంక్ సమీపంలో పొదలను తొలగించి, ఎస్సీ కాలనీ కళ్యాణ మండపం శుభ్రపరిచారు. మధ్యాహ్న సమయంలో సత్తుపల్లి ఎక్సైజ్ ఎస్సై ముకుంద శేఖర్ చే మత్తుపదార్థాలు దుర్వినియోగం పై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మత్తు పదార్థాలను స్వీకరించే వారి లక్షణాలు తెలియజేస్తూ అలాంటి వారి సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా మత్తు పదార్థాలకు బానిసలైన వారు చేసే నేరాలకు కలిగే నష్టాలను తెలియజేస్తూ చట్టపరమైన శిక్షలను గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డా. ఎం మాధవి డా. ఎం. బాలకృష్ణ మరియు రేజర్ల ఇంచార్జ్ హెచ్ఎం ఉపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, పంచాయతి సెక్రటరీ కె శ్రీరామ్ మరియు జడ్పీహెచ్ఎస్, రేజర్ల పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..

కమల్ పాషా , రెహనా కమల్ పాషా,
మహిళలు, యువతతో కలిసి ప్రచారం

- మౌలిక వసతుల కల్పన ప్రధాన లక్ష్యం

- సీసీ రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైనేజీల ఏర్పాటుకు కృషి చేస్తాం.

సత్తుపల్లి ఫిబ్రవరి 05 మీ వార్త ఆర్ సి:

సత్తుపల్లి మున్సిపాలిటీ అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు కమల్ పాషా, ఎండి రెహనా పాషా ఇంటింటి ప్రచారంతో ప్రజల్లోకి వెళ్తున్నారు. ముఖ్యంగా 20, 22 వార్డుల్లో మౌలిక వసతుల కల్పనే ప్రధాన లక్ష్యంగా అభ్యర్థులు ఓటర్లను అభ్యర్థిస్తున్నారు.

20వ వార్డు: కమల్ పాషా ప్రచార పర్వం

20వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కమల్ పాషా గురువారం వార్డులో విస్తృతంగా పర్యటించారు.

మౌలిక వసతులు, సీసీ రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైనేజీల ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డులు, ఇళ్లు, ఇళ్ల స్థలాల మంజూరుకు కృషి చేస్తానని తెలిపారు.

నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

వార్డులో ఉన్న విద్యుత్ సమస్యను గమనించి, తన సొంత ఖర్చులతో ఎలక్ట్రిక్ పోల్స్ ఏర్పాటు చేసి తన సేవా దృక్పథాన్ని చాటుకున్నారు.

22వ వార్డు: ఎండి. రెహనా కమల్ పాషా ముమ్మర ప్రచారం

22వ వార్డులో అభ్యర్థిని ఎండి. రెహనా కమల్ పాషా మహిళలు, యువతతో కలిసి ప్రచారం నిర్వహించారు. 22వ వార్డును అభివృద్ధిలో ముందంజలో ఉంచి, ఒక ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.ఇంటింటికి వెళ్లి ప్రజల సాధకబాధకాలను అడిగి తెలుసుకున్నారు.

స్థానికంగా ఉన్న కుటుంబ నేపథ్యం, వార్డు పరిస్థితులపై పూర్తి అవగాహన ఉండటం వీరికి కలిసి వచ్చే అంశం.

అభ్యర్థులు ఇద్దరూ తమ ప్రచారంలో గతంలో చేసిన సేవా కార్యక్రమాలను గుర్తు చేస్తున్నారు.

కోవిడ్ సమయంలో కరోనా కష్టకాలంలో అనేకమందికి ఆర్థిక సహాయం అందించడంతో పాటు, ఆసుపత్రుల్లో వైద్యం చేయించి ప్రాణదాతగా నిలిచిన కమల్ పాషా సేవలను ప్రజలు కొనియాడుతున్నారు. ఆలవాల కరుణాకర్, రాయల కోటేశ్వరావు, జూపాటి పాపారావు, ప్రణతి వెంకటేశ్వర రావు, కొత్తపల్లి శివ, గజ్జల శీను, సంపత్, యూనిస్ తదితరులు పాల్గొని కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలపాలని కోరారు. ఈ నెల 11న జరిగే ఎన్నికల్లో "హస్తం" గుర్తుపై ఓటు వేసి అఖండ విజయాన్ని చేకూర్చాలని అభ్యర్థులు విజ్ఞప్తి చేస్తున్నారు..

తనదైనశైలిలోప్రచారంలో దూసుకుపోతున్న
ఎర్రజెండా ముద్దుబిడ్డ కనుకుంట్ల సాహితి

- 15వ డివిజన్ అభివృద్ధి నా లక్ష్యం

- 15వ డివిజన్ ను అత్యధికకోట్లమెజారిటీతో గెలిచి ఎమ్మెల్యే కూనమనేని జిల్లా కార్యదర్శి సాబీర్ పాషలకు బహుమతిగా అందిస్తా

- కనుకుంట్ల సాహితి

కొత్తగూడెం ఫిబ్రవరి 05 మీ వార్త ఆర్సి:

తనపై నమ్మకం విశ్వాసంతో భారత కమ్యూనిస్టు పార్టీ కొత్తగూడెం మున్సిపాలిటీ కార్పొరేషన్ అభ్యర్థిగా నిలబెట్టినందుకు భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు గౌరవనీయులు కూనంనేని సాంబశివరావు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే షాబీర్ పాష గార్లకు ఈ డివిజన్లో అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిచి బహుమతిగా అందిస్తానని ఈ ప్రాంతంలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం కొత్తగూడెం శాసనసభ్యులు కూనమనేని సహాయ సహకారాలతో డివిజన్ అభివృద్ధి చేస్తానని గత పాలకుల నిర్లక్ష్య వ్యవహరిని చేదిస్తానని ఈ ప్రాంత అభివృద్ధి కమ్యూనిస్టు పార్టీని గెలిపించడం వల్లనే జరుగుతుందని గతంలో మా తల్లి గారైన కనుకుంట్ల దుర్గ కూరగాయల శ్రీనివాస్ ఈ ప్రాంత మున్సిపాలిటీ కౌన్సిలర్లుగా ఉన్నప్పుడు వేసిన రోడ్లు కాలువలు తప్ప గత 15 సంవత్సరాల నుండి బస్తీలలో ఇలాంటి రోడ్లు గాని ట్రైన్లు గాని కరెంటు పోల్స్ గాని లేకపోవడం విచారకరమని అనుకుంటా సాహితీ ఆవేదన వ్యక్తం చేశారు. తను అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించినట్లయితే నిరంతరం మీ ఇంటి బిడ్డగా రామవరం లో వేణుగోపాల స్వామి మందిరం ఏరియాలో మా తండ్రి కూరగాయల శ్రీనివాసులు మాకు ఇచ్చిన ఇచ్చిన సొంత ఇంటిలో ఉంటూ మీకు అందుబాటులో మీ సేవలు చేయడానికి ఉంటానని ఈరోజు ఇంటింటికి తిరిగిన ప్రచారంలో భాగంగా తణుకుల సాహితీ అన్నారు,ఈనాటి ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఐ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సలిగంటి శ్రీనివాస్ సిపిఐ పార్టీ కొత్తగూడెం రెండవ టౌన్ పరిధిలో గల ప్రజాసంఘాల నిర్మాణ కార్యదర్శి తూముల శ్రీనివాస్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజ్మీర బాలాజీ నాయక్ ఏఐటీయూసీ సెంట్రల్ కమిటీ సభ్యులు సందెబోయిన శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ కనుకుంట్ల దుర్గ, కూరగాయల శ్రీనివాస్, టూ ఇంక్లైన్ గ్రామ శాఖ ఉపసర్పంచ్ సింగిరాల రమేష్, బి, రాంబాబు మహిళా సంఘం నాయకురాలు రోజా శ్రావణి తదితరులు పాల్గొన్నారు..

లేఔట్ అనుమతుల జారీలో
నిబంధనలు కట్టుదిట్టంగా పాటించాలి...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- లేఔట్ అనుమతికి అప్రోచ్ రోడ్డు నిర్మాణం తప్పనిసరి

- వాటర్ బాడీస్ ఎఫ్.టి.ఎల్., బఫర్ జోన్ లలో ఎటువంటి అనుమతులు ఇవ్వవద్దు

- జిల్లా స్థాయి లేఔట్ కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

ఖమ్మం ఫిబ్రవరి 05 మీ వార్త ప్రతినిధి:

లేఔట్ అనుమతుల జారీలో నిబంధనలను కట్టుదిట్టంగా పాటించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ ప్రజ్ఞా సమావేశ మందిరంలో జిల్లా స్థాయి లేఔట్ కమిటీ సమావేశంలో మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి పాల్గొన్నారు.పెండింగ్ ఉన్న లేఔట్ అనుమతులపై కలెక్టర్ సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్, ఇతర లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో సుదీర్ఘంగా చర్చించి, ప్రతి లే అవుట్ దరఖాస్తుకు సంబంధించి సంబంధిత శాఖల నుంచి రిమార్క్స్, అభ్యంతరాలను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 12 డ్రాఫ్ట్ లేఔట్, 4 ఫైనల్ లేఔట్ లను కమిటీ పరిశీలించిందని అన్నారు. లేఔట్ అనుమతులను మంజూరు చేసే సమయంలో తప్పనిసరిగా ఎటువంటి వాటర్ బాడి ఎఫ్.టి.ఎల్., బఫర్ జోన్ పరిధిలో రాకుండా జాగ్రత్త పడాలని అన్నారు. లేఔట్ లో అప్రోచ్ రోడ్డు 18 మీటర్లు ఉండాలని అన్నారు. రోడ్డు నిర్మాణానికి అవసరమైన మేర భూమి లే ఔట్ లో కేటాయింపులు జరిగేలా అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. లేఔట్ ప్రాంతం నీటి వనరులు, నీటి ప్రవాహాలకు నిర్దేశించిన దూరంలో ఉండాలని, ఎఫ్.టి.ఎల్, బఫర్ జోన్ లలో అనుమతులు జారీ చేయడం కుదరదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఏడి సర్వే ల్యాండ్ రికార్డ్స్, మండల సర్వేయర్, ఆర్డిఓ లు సంయుక్తంగా లేఔట్ దరఖాస్తును చుట్టు పక్కల సర్వే నెంబర్లను పరిశీలించి రిపోర్ట్ అందించాలని అన్నారు. లేఔట్ ప్రాంతంలో గతంలో ఏమైనా నీటి వనరులు ఉన్నాయా అని సంబంధిత అధికారులు క్షుణ్ణంగా సాంకేతికతను వినియోగిస్తూ పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. లేఔట్ ఆమోద ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని, నిబంధనలకు లోబడి మాత్రమే అనుమతులు జారీ చేయాలని, మనం జారీ చేసిన అనుమతుల నిబంధనలను అభివృద్ధి సమయంలో పాటిస్తున్నారు లేదో పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఎస్.డి.సి. ఎం. రాజేశ్వరి, ఆర్ అండ్ బి ఎస్ఈ యాకోబు, పి ఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, ఎన్పిడిసిఎల్ ఎస్ఈ. శ్రీనివాసా చారి, డిస్ట్రిక్ట్ టౌన్ కంట్రీ ప్లానింగ్ అధికారి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రాజేందర్, ఏదులాపురం టౌన్ ప్లానింగ్ అధికారి, ఈఈ ఇరిగేషన్ శ్రీనివాస రెడ్డి, డీఈ ఇరిగేషన్ కే. రాజేష్, తహసీల్దార్లు రాంప్రసాద్, సైదులు, శ్వేత, అరుణ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

బొగ్గు గనిలో పేలుడు.. 10 మంది మృత్యువాత

మేఘాలయలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. తాఫ్లె ప్రాంతంలోని ఓ బొగ్గు గనిలో గురువారం పేలుడు సంభవించడంతో, కనీసం 10 మంది కార్మికులు మరణించారు. ఈ దుర్ఘటనతో స్థానికంగా తీవ్ర విషాదం నెలకొంది. వార్తా సంస్థల కథనాల ప్రకారం, గని లోపల ఈ పేలుడు జరగడంతో కార్మికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతులంతా అసోం రాష్ట్రానికి చెందిన వలస కార్మికులుగా అధికారులు అనుమానిస్తున్నారు. వీరిలో ఒకరిని కటిగొరా ప్రాంతానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. మిగతా వారి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ దుర్ఘటన గురించి తెలియగానే మేఘాలయ పోలీసులు, సహాయక బృందాలు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నాయి. గనిలోపల చిక్కుకున్న వారిని బయటకు తీసుకొచ్చేందుకు సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగిస్తున్నాయి. మేఘాలయలో తరచూ జరుగుతున్న చట్టవిరుద్ధమైన 'ర్యాట్-హోల్' మైనింగ్ వల్లే ఇలాంటి ప్రమాదాలు పునరావృతం అవుతున్నాయని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనపై పూర్తిస్థాయి దర్యాప్తు ప్రారంభమైంది. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలపై అధికారులు పూర్తి వివరాలు వెల్లడించాల్సి ఉంది.

వైరా మున్సిపాలిటీలో కదం తొక్కిన గులాబీ దళం..

- నామపువ్వాడతాత మధు రోడ్ షో కు భారీ స్పందన.

వైరా ఫిబ్రవరి 05 మీ వార్త ప్రతినిధి:

వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్, సీపీఎం అభ్యర్థులు విజయాన్ని కాంక్షిస్తూ గురువారం బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, వైరా మున్సిపాలిటీ ఎన్నికల ఇంచార్జి, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాత మధుసూదన్ ఆధ్వర్యంలో జరిగిన రోడ్ షో కు భారీ స్పందన లభించింది. అధిక సంఖ్య లో నాయకులు, కార్యకర్తలు పాల్గొని రోడ్ షో ను విజయవంతం చేసారు. ఈ సందర్భంగా ముందుగా వైరా ఎస్టీ కాలనీలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, వేద పండితుల ఆశీర్వచనాలు స్వీకరించారు. అనంతరం పట్టణంలోని వివిధ వార్డుల్లో పర్యటించి ప్రజలతో మమేకమై ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ చైర్మన్ అభ్యర్థి కట్టా స్వరూప రాణి, బీఆర్ఎస్ మూడవ వార్డ్ అభ్యర్థి కారుకొండ బోసు, తొమ్మిదవ వార్డ్ సీపీఎం అభ్యర్థి గుడిమెట్ల రజితలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఆయా వార్డుల్లో బీఆర్ఎస్, సీపీఎం నాయకులు, కార్యకర్తలతో కలిసి రోడ్ షో నిర్వహించి ఇంటింటా ప్రచారం చేపట్టారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేస్తూ "కాంగ్రెస్ బాకీ కార్డు"లను ఇంటింటికి పంపిణీ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఈ సందర్భంగా వారు విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు గుర్తు చేస్తూ మరోసారి బీఆర్ఎస్‌కు అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైరా మాజీ శాసన సభ్యురాలు బానోత్ చంద్రావతి, సీపీఎం పార్టీ డివిజన్ సెక్రటరీ వీరభద్రం, రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, నియోజకవర్గ నాయకురాలు బానోత్ మంజుల, బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు, వైరా రూరల్, పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, సురేష్, మాజీ ఎంపీపీ కట్టా కృష్ణార్జునరావు, వనమా వీశ్వేశ్వరరావు, బీఆర్ఎస్ ఖమ్మం కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ, సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, రఘునాథపాలెం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వీరునాయక్, బీఆర్ఎస్ నాయకులు మోరంపూడి ప్రసాద్ రావు, ముత్యాల వెంకట అప్పారావు, షేక్ లాల్ మొహమ్మద్, పట్టణ మహిళా అధ్యక్షురాలు బానోత్ సక్కుబాయి, నాయకులు ఎదునూరి శ్రీను, వాకదాని కోటేశ్వరరావు, మాజీ కౌన్సిలర్లు, వైరా పట్టణ, రూరల్ మండల నాయకులు, కార్యకర్తలు, యువజన విభాగం నాయకులు గొల్లపూడి హరికృష్ణ, మోరంపూడి సాయి, చీకటి రాంబాబు, కృష్ణ ప్రసాద్, సద్దాం, విజయ్ తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు..

స్వచ్ఛమైన నీరు, పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి - దమ్మపేట పంచాయతీ పాలకవర్గం

- స్పర్శ ప్రతిజ్ఞ చేయించిన హెల్త్ సెంటర్ నిర్వాహకులు

దమ్మపేట ఫిబ్రవరి 05 మీ వార్త ఆర్ సి:

దమ్మపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రతీ నెల నిర్వహించే విలేజ్ హెల్త్ శానిటేషన్ అండ్ న్యూట్రిషన్ డే కార్యక్రమం గురువారం రోజున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందస్తుగా కుష్టువ్యాధి సోకిన వారిపై వివక్ష చూపకుండా వైద్యం అందించే సేవ కై కార్యక్రమంలో పాల్గొన్న ప్రతిఒక్కరితో ప్రతిజ్ఞ చేయించారు. తదనంతరం ఆస్పత్రులలో కాన్పులు చేయించడం కోసం తీసుకోవల్సిన కార్యాచరణ గురించి హెల్త్ సూపర్వైజర్ తెలియజేశారు. ముఖ్యంగా మాతా శిశు మరణాలు తగ్గించడం, ప్రతి గర్భిణీ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ నమోదు, గర్భిణీ స్త్రీలకు ధనుర్వాతం మరియు డిఫ్తీరియా నుండి రక్షించే టి.డి టీకా మొదటిది చేయించుకొన్న నెల తరువాత రెండోవ టి.డి చేయించాలి అని తెలియజేశారు. ప్రతి నెల ప్రభుత్వ హాస్పిటల్లో చెక్ అప్ చేయించుకోవాలి అన్నారు. అట్టి గర్భవతి యొక్క కాన్పు ప్రభుత్వ ఆసుపత్రి లోనే అవ్వాలి అని, ఈ విధంగా హాస్పిటల్లో కాన్పు అవ్వడం వలన మాతా శిశు మరణాలు తగ్గించవచ్చు. బిడ్డకు కూడా వేయవలసిన వ్యాక్సిన్ వేస్తారు. పరిసరాల పరిశుభ్రత, మురుగు నీరు నిల్వలు చేయడంతో డెంగ్యూ, చికెన్ గున్యా, ఇంటి చుట్టూ పక్కల వాటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలి. నీటి నిల్వలు అనగా చెత్తాచెదారం పడకుండా చూసుకోవడం వలన దోమలను నివారించవచ్చు తద్వారా జ్వరాలు రాకుండా అరికట్టవచ్చు అన్నారు. జనవరి 31 నుండి ఫిబ్రవరి 13 వరకు స్పర్శ పోగ్రామ్ జరుగుతుంది. ఈ పోగ్రామ్ ఉద్దేశ్యం స్పర్శ లేని మచ్చలు ఉంటే వెంటనే ఆశా వర్కర్ కి తెలియచేయాలి అన్నారు. ఈ సర్పంచ్ పాలక వర్గ సభ్యులు మాట్లాడుతూ త్రాగే నీరు కలుషితం అవ్వకుండా మురుగు నీరుతో నిండి ఉన్న గేట్ వాల్వ్ లను గుర్తించి మారుస్తున్నాము అని, మంచినీటి ట్యాంకులను శుభ్రం చేయించడం జరిగింది అని, డ్రైన్లలో పెద్ద ఎత్తున మురిగి నీరు చేరి దుర్వాసన వెదజల్లుతుంది అని, అవకాశం ఉన్న చోట్ల జెసిబి తో డ్రైనేజీ ని శుభ్రం చేయించాం అని, వ్యాపారులు డ్రైనేజ్ పై వేసిన బిళ్ళలు తీయాలి అని నెల రోజులు టైం ఇచ్చాము అని, మంచినీటి పైపు లీకులను గుర్తించి ప్యాచీలు వేయించాము, రోడ్ల పై పేరుకుపోయిన మట్టిని శుభ్రం చేయించడం తెలియజేశారు. ప్రతీ అంగన్వాడీ కేంద్రాలను సందర్శిస్తున్నాము అని, హెల్త్ సెంటర్లకు, అంగన్వాడీ కేంద్రాలకు అవసరమైన మౌళిక వసతులను పంచాయతీ ద్వారా కల్పిస్తాము అని, హెల్త్ సెంటర్లను తీసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, రూపా రాంబాబు, పసుమర్తి కుసుమాంబ, ధర్మసోతు పద్మ, హెల్త్ సూపర్వైజర్ కే. రత్తమ్మ, ఏ.ఎన్.ఎం లు పి.సరిత, టి.అనిత, ఆశాలు నారాయణమ్మ, రజిత, సంధ్య, రమణ రమాదేవి, వరలక్ష్మి, సమ్మక్క, అంగన్వాడీ టీచర్లు శాంతి, రమణ, మంగాదేవి, బేగం, పద్మ, గౌస్య, సుమతి, అలివేలు, హేమ, విజయ, ధనలక్ష్మి, విజయలక్ష్మి, గర్భవతులు, బాలింతలు, పంచాయతీ సిబ్బంది భీమా శ్రీనివాసరావు తదితరులు హాజరయ్యారు..

కొత్తగూడెం న్యాయవాదుల విధులు బహిష్కరణ..

కొత్తగూడెం ఫిబ్రవరి 05 మీ వార్త:

బుధవారం చేవెళ్లకు చెందిన యువ మహిళా న్యాయవాది కుమారి స్వప్న హత్యను తీవ్రంగా ఖండిస్తూ, గురువారం ఉదయం కొత్తగూడెం జిల్లా కోర్టు ఎదుట న్యాయవాదులు ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తెలంగాణ రాష్ట్ర ఫెడరేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో న్యాయవాదులు విధులు బహిష్కరించి, జిల్లా కోర్టు మెయిన్ గేట్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు. న్యాయవాదులపై జరుగుతున్న దాడులు వ్యక్తులపై మాత్రమే కాకుండా, మొత్తం న్యాయ వ్యవస్థపై జరుగుతున్న దాడులేనని వారు స్పష్టం చేశారు. యువ న్యాయవాది స్వప్న గతంలో మూడుసార్లు పోలీసులను ఆశ్రయించినప్పటికీ సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని, నాలుగోసారి ఆమె తన ప్రాణాలతో మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చిందని న్యాయవాదులు ఆవేదన వ్యక్తం చేశారు. కొద్ది రోజుల్లో వివాహం చేసుకుని కొత్త జీవితం ప్రారంభించాల్సిన సమయంలో దుండగుల చేతుల్లో ఆమె భవిష్యత్తు చిద్రమైందని లక్కినేని సత్యనారాయణ పేర్కొన్నారు. ఇది కేవలం ఒక హత్య మాత్రమే కాదని, పోలీస్ వ్యవస్థ నిర్లక్ష్యానికి, పాలనా వైఫల్యానికి వచ్చిన ఘోర ఫలితమని న్యాయవాదులు తీవ్రంగా విమర్శించారు. నిందితులను వెంటనే అరెస్టు చేయాలని, కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారించాలని, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే స్వప్న తల్లికి, ఆమె సహచరులకు పూర్తి స్థాయి రక్షణ కల్పించాలని కోరారు. ఈ ఉద్యమం ఇక్కడితో ఆగదని, న్యాయవాదుల రక్షణ చట్టం అమలులోకి వచ్చే వరకు న్యాయవాదులు నిద్రపోరని స్పష్టం చేశారు. ప్రతి స్వరం ఒక ఉద్యమంగా మారుతుందని, ప్రతి న్యాయవాది ఒక అగ్నికణంగా మారతాడని లక్కినేని హెచ్చరించారు. స్వప్న కుటుంబానికి రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులందరూ అండగా నిలుస్తారని ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ లీగల్ ప్రోఫేషనల్స్ అసోసియేషన్ (ఐ.యల్. పి.ఏ) ఐలు, ఐఏయల్, న్యాయవాది పరిషత్ ప్రతినిధులతో పాటు మహిళా న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ వేడుకకు హాజరైన రాయగూడెం గ్రామ సర్పంచ్ బోయిన వేణు...

నేలకొండపల్లి ఫిబ్రవరి 05 మీ వార్త ఆర్ సి: నేలకొండపల్లి మండలం రాయిగూడెం గ్రామంలో బోయిన హుస్సేన్-లక్ష్మి దంపతుల కుమార్తెల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ వేడుకకు రాయగూడెం గ్రామ సర్పంచ్ బోయిన వేణు హాజరై చిన్నారులు వైష్ణవి,దనేష్,అభినేష్ లను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్. సూరేపల్లి ప్రేమ్ కుమార్. గ్రామ పెద్దలు నంబూరి రామారావు బైరు లక్ష్మీనారాయణ బోయిన రేణుకా రావు నంబూరి నరేందర్ కోసూరు సత్యం బోయినబ్రహ్మం పందిటి నరసింహారావు తీగ రామయ్య బల్లి వీరయ్య బోయిన రమేష్ మాతింగి వెంకట్ నారాయణ తదితరులు పాల్గొన్నారు..

సంక్షేమ పథకాలు అమలు కావాలంటే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ని గెలిపించండి కాంగ్రెస్ కి బుద్ధి చెప్పండి

- దొడ్డి తాతారావు

చర్ల జనవరి 05 మీ వార్త ప్రతినిధి: రాష్ట్రంలో జరగబోవు మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిలను గెలిపించాలని చర్ల మండల బిఆర్ యస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు తెలియజేశారు. గత 9 సంవత్సరాల పరిపాలనలో గ్రామలు పట్నాలు కెసిఆర్ పరిపాలనలో అభివృద్ధి చెందాయి పట్టణాల్లో గ్రామలరోడ్లు సెంటర్ లైటింగ్ డ్రైనేజీలు ఇంటింటికీ మంచినీళ్లు పార్క్ లు రైతు వేదికలు కోట్ల కొలది మొక్కలు నాటించడం 24 గంటలు కరెంటు రైతు బంధు రైతు బీమా మిషన్ కాకతీయ మిషన్ భగీరథ 57 సంవత్సరాలకు ఆసరా పెన్షన్లు వికలాంగులకు ఒంటరి మహిళలకు వితంతువులకు ఫెన్సన్లు కెటిఆర్ కిట్టు 26 మెడికల్ కళాశాలలు ప్రతీ జిల్లాకు కలెక్టర్ ఆఫీసులు కెసిఆర్ ప్రజల కోసం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుని 3 వ సంవత్సరం అడుగు పెట్టిన అభివృద్ధి శూన్యం 6 గ్యారంటీలు అమలు లేవు రైతులందకి రైతు బంధు లేదు గ్యాస్ 5 వందలకు లేదు పెన్షన్ 4వేలు లేదు మహిళలకు తులం బంగారం లేదు ప్రతీ మహిళకు 2500 రూ లేదు ఉద్యోగులకు డిఎ లు లేవు పిఆర్సీ లేదు రిటైర్డ్ అయిన ఉద్యోగులకు పెన్షన్ బెనిఫిట్స లేవు కావున పట్టణ ప్రజలారా అభివృద్ధి కావాలంటే కారు గుర్తుకే మీ ఓటు వేసి మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిలను గెలిపించాండి అభివృద్ధికి సహకరించాలని కోరుతున్నాను..

పేదోడి ఇల్లు కంటే కాళేశ్వరం కమిషన్లే ముఖ్యం అనుకున్నారు.

- గత పాలకులపై అశ్వారావుపేట మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మంత్రి పొంగులేటి నిప్పులు.

అశ్వారావుపేట ఫిబ్రవరి 05 మీ వార్త : మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా అశ్వారావుపేటలో గురువారం నిర్వహించిన భారీ రోడ్ షోలో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రతిపక్షాలపై విమర్శనాస్త్రాలు సంధించారు. గత పదేళ్ల పాలనలో పేదవాడి సొంతింటి కలను కేసీఆర్ ప్రభుత్వం తుంగలో తొక్కిందని, కమిషన్ల కోసమే ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇచ్చారని ఆయన మండిపడ్డారు. కమిషన్ల కక్కుర్తితోనే ఇళ్ల నిర్మాణం నిర్లక్ష్యం! ప్రచార సభల్లో మంత్రి మాట్లాడుతూ.. గత పాలకులు పేదవాడి ఆత్మగౌరవమైన ఇల్లు కట్టించడం కంటే, తమ జేబులు నింపుకోవడానికే మొగ్గు చూపారు. పేదవాడికి ఇల్లు కట్టిస్తే కమిషన్లు రావని, లక్షల కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా వచ్చే వేల కోట్ల కమిషన్ల కోసమే ప్రాధాన్యత ఇచ్చారు అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిందని, అందులో అశ్వారావుపేటకే 4,500 ఇళ్లు కేటాయించినట్లు గుర్తుచేశారు. దొరల పాలన వర్సెస్ పేదల పాలన నాడు వరి వేస్తే ఉరే అన్న దొరల పాలన చూశాం.. నేడు రైతును రాజును చేస్తున్న ఇందిరమ్మ పాలన చూస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వం రైతులకు బేడీలు వేస్తే, తాము అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే 21 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసి చిత్తశుద్ధిని నిరూపించుకున్నామన్నారు.ప్రతిపక్షాలకు డిపాజిట్లు కూడా దక్కవు అశ్వారావుపేట అభివృద్ధిని విస్మరించిన వారికి ఈ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని మంత్రి హెచ్చరించారు. రూ. 230 కోట్లతో నియోజకవర్గాన్ని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతున్నామని హామీ ఇచ్చారు. సర్వే నంబర్ 911, 1228 వంటి దశాబ్దాల నాటి భూ సమస్యలను పరిష్కరించే బాధ్యత రెవెన్యూ మంత్రిగా తానే స్వయంగా తీసుకుంటానని హామీ ఇచ్చారు. మొన్నటి ఫలితాలే రిపీట్ అవుతాయి. అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రానికే 'తీపి కబురు' అందించిన అశ్వారావుపేట, ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ప్రభంజనానికి నాంది పలకబోతోందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థులను, మిత్రపక్షమైన సీపీఐ(ఎం) అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించి, ప్రతిపక్షాలకు రాజకీయ సమాధి కట్టాలని పిలుపునిచ్చారు.

నేటి నుండి చర్లలో డివిజన్ స్థాయి సిఎం కప్ క్రీడా పాటీలు

- నూతనంగా నిర్మించిన పోలీస్ శాఖ గ్రౌండ్ లో ప్రారంభం..

చర్ల పిబ్రవరి 05 మీ వార్త ప్రతినిధి: చర్ల మండలంలో పోలీస్ శాఖ ఆద్వర్యంలో నూతనంగా నిర్మించిన క్రీడా మైదానంలో నేటి నుండి సిఎం కప్ డివిజన్ స్థాయి క్రీడా పొటీలు నిర్వహించనున్నట్లు సిఎం కప్ క్రీడల కన్వినర్ ఎంపిడివో ఈదయ్య సిఐ రాజువర్మలు తెలిపారు.రెండురోజుల పాటు జరగనున్న క్రీడాపొటీల్లో కబడ్డీ ఖఖో వాలీబాల్ ఫుట్ బాల్ క్యారమ్స్ అథ్లెటిక్స్ పొటీలు నిర్వహించనున్నారు.కావున చర్ల దుమ్ముగూడెం భద్రాచలం మండలాలకు చెందిన క్రీడాకారులు యువతి,యువకులు పాల్గొని పొటీలను విజయవంతం చెయ్యాల్సిందిగా కోరారు.ఈ పొటీల్లో పాల్గొనే క్రీడాకారులకు భోజన వసతి కలదు.మరిన్ని వివరాలకు ఎంపిడివో సిఐ రాజువర్మలు తెలిపారు.రెండురోజుల పాటు జరగనున్న క్రీడలను తిలకించి విజయవంతం చెయ్యాలని అన్నారు..

అమెరికా, భారత్ వాణిజ్య ఒప్పందంపై త్వరలో ఉమ్మడి ప్రకటన

భారత్, అమెరికా మధ్య జరిగిన వాణిజ్య ఒప్పందంపై త్వరలో ఉమ్మడి ప్రకటన ఉంటుందని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. రెండు దేశాల మధ్య జరిగిన అతిపెద్ద ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంలో ఇది మొదటి అంకమని ఆయన అన్నారు. రెండు దేశాల నుంచి వచ్చే వారంలో సంయుక్త ప్రకటన వెలువడుతుందని కేంద్ర మంత్రి వెల్లడించారు. ఒప్పందానికి సంబంధించి ముసాయిదా తుది రూపు సిద్ధమవుతోందని పీయూష్ గోయల్ అన్నారు. ఈ ఒప్పందానికి సంబంధించి మార్చి నెల మధ్యలో సంతకాలు జరిగే అవకాశముందని వెల్లడించారు. ఉమ్మడి ప్రకటన వెలువడిన అనంతరం, భారతదేశంపై సుంకాలను 18 శాతానికి తగ్గిస్తూ అమెరికా ఒక కార్యనిర్వాహక ఉత్తర్వును విడుదల చేస్తుంది. మూడు రోజుల క్రితం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ప్రధాని మోదీ ఫోన్‌లో మాట్లాడడం తెలిసిందే.

ఎయిర్ ఇండియా 'నమస్తే వరల్డ్' ఆఫర్లు

ప్రముఖ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా ప్రత్యేక ఆఫర్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. 'నమస్తే వరల్డ్' పేరుతో తీసుకొచ్చిన ఈ ఆఫర్ల కింద విమాన టికెట్‌పై 20 శాతం తగ్గింపు ధరతో విక్రయిస్తున్నది. దీంతో దేశీయంగా ప్రారంభ విమాన టికెట్ ధర రూ.1,499గా నిర్ణయించిన సంస్థ..అంతర్జాతీయ రూట్‌లో రూ.5,033కి విక్రయించనున్నది. ఉత్తర అమెరికా, యూరప్, బ్రిటన్, ఆస్ట్రేలియా దేశాల మధ్య నడిచే విమాన సర్వీసులకు ఈ ఆఫర్ వర్తించనున్నది. గురువారం అర్ధరాత్రి లోపు బుకింగ్ చేసుకోనున్న ప్రయాణికులు ఈ నెల 11 నుంచి డిసెంబర్ 31లోగా ఎప్పుడైనా ప్రయాణించవచ్చునని తెలిపింది. బుకింగ్ చేసుకున్న తేదీని మార్చుకునే అవకాశం కూడా ప్రయాణికులకు కల్పించింది. జీతితీతినిటతిజీ.ఇనీఏ, కంపెనీ మొబైల్ యాప్ ద్వారా బుకింగ్ చేసుకున్న వారికి మాత్రమే ఈ ఆఫర్ వర్తించనున్నది. అలాగే ఎస్బీఐ క్రెడిట్ కార్డుతో బుకింగ్ చేసుకున్నవారికి రూ.10 వేల వరకు రాయితీ లభించనున్నది.

ఉద్యోగులకు కాగ్నిజెంట్ గుడ్‌న్యూస్

ప్రముఖ ఐటీ సేవల సంస్థ కాగ్నిజెంట్ టెక్నాలజీ సొల్యూషన్స్ తమ ఉద్యోగులకు గుడ్‌న్యూస్ చెప్పింది. 2025 సంవత్సరానికి గానూ 100శాతం బోనస్ ప్రకటించింది. రెండేళ్లకు ముందే కంపెనీ తన లక్ష్యాలను చేరినందుకు గానూ ఈ బోనస్ చెల్లింపులు చేయనున్నట్లు కంపెనీ వెల్లడించింది. ఈ మేరకు కాగ్నిజెంట్ సీఈఓ ఎస్.రవికుమార్ ఉద్యోగులకు పంపిన ఈ-మెయిల్ సందేశంలో పేర్కొన్నారు. "ఉద్యోగుల క్రమశిక్షణ, పనితీరు, కాగ్నిజెంట్‌పై మన క్లయింట్ల నిబద్ధతకు 2025లో కంపెనీ సాధించిన ఫలితాలే ప్రత్యక్ష ఉదాహరణ. ఉద్యోగుల కృషికి గుర్తింపుగా.. 100శాతం బోనస్ ప్రోగ్రామ్‌ను అమలుచేస్తాం" అని రవికుమార్ తన సందేశంలో తెలిపారు. ఆదాయ వృద్ధి, లాభాలు వంటి అంశాల ఆధారంగా ప్రపంచవ్యాప్తంగా అత్యుత్తమ పనితీరు కనబరిచిన అగ్ర శ్రేణి సంస్థల జాబితాలో కాగ్నిజెంట్ చేరింది. 'విన్నర్స్ సర్కిల్'గా అభివర్ణించే ఈ జాబితాలో 2027 నాటికి చేరాలని కాగ్నిజెంట్ లక్ష్యంగా పెట్టుకోగా.. 2025లోనే కంపెనీ దాన్ని సాధించగలిగింది. 2025 మొత్తానికి కాగ్నిజెంట్ ఆదాయం 7% పెరిగి 21.10 బిలియన్ డాలర్ల (సుమారు రూ.1.90 లక్షల కోట్ల)కు చేరింది. జనవరి-డిసెంబరును ఆర్థిక సంవత్సరంగా ఈ కంపెనీ పరిగణిస్తుంటుంది. అమెరికా కేంద్రంగా కార్యకలాపాలు సాగించే ఈ సంస్థకు ప్రపంచవ్యాప్తంగా మొత్తం 3.50 లక్షల మందికి పైగా ఉద్యోగులు ఉన్నారు. వీరిలో మెజార్టీ ఉద్యోగులు భారత్‌లోనే పని చేస్తున్నారు.

నేడే ఫైనల్ పోరు

ఐసీసీ అండర్-19 వన్డే ప్రపంచకప్‌లో యువ భారత జట్టు.. నేడు ఇంగ్లండ్‌తో జరుగబోయే ఫైనల్‌లో అమీతుమీ తేల్చుకోనుంది. ఇరుజట్లూ టోర్నీలో అపజయమన్నదే లేకుండా ఫైనల్ చేరి టైటిల్ పోరుకు సిద్ధమయ్యాయి. ఈ టోర్నీలో భారత్ ఇప్పటికే 5 టైటిల్స్ గెలిచి ఆరో కప్పుపై కన్నేసింది. ఇంగ్లండ్‌కు మాత్రం 1998 తర్వాత మళ్లీ ట్రోఫీ దక్కలేదు. ఈసారి ఎలాగైనా 28 ఏండ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించాలని ఆ జట్టు బరిలోకి దిగుతున్నది. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి ప్రారంభమయ్యే మ్యాచ్‌ను స్టార్ స్పోర్ట్స్, జియో హాట్‌స్టార్‌లో వీక్షించొచ్చు.

లవ్లీనా బోర్గోహైన్

ఢిల్లీ : బాక్సమ్ ఎలైట్ ఇంటర్నేషనల్ 2026 టోర్నీలో భారత బాక్సర్ లవ్లీనా బొర్గొహైన్ బోణీ కొట్టింది. స్పెయిన్‌లో జరుగుతున్న ఈ టోర్నీలో భాగంగా గురువారం జరిగిన మహిళల 75 కిలోల తొలి రౌండ్ బౌట్‌లో లవ్లీనా.. 5:0తో ఉక్రెయిన్ బాక్సర్ ఒల్హాపై ఏకపక్ష విజయం సాధించింది. ఆమెతో పాటు మంజు రాణి (48 కి.), నీతూ (51 కి.), కుసుమ్ (51 కి.), అరుంధతి (70 కి.) విజయాలు సాధించారు.

తెలంగాణ ప్రజలను నమ్మించి గొంతులు కోశారు

అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఆస్తులు సంపాదించారు

ఆది శ్రీనివాస్,ప్రభుత్వ విప్

హైదరాబాద్ : తెలంగాణ ఉద్యమం మాదే. తెలంగాణ మేమే తెచ్చాం. తెలంగాణ అంటే బీఆర్ఎస్ పార్టీ . ఇంత కాలం గులాబీ పార్టీ నాయకులు చెప్పుకొని తిరిగారు. సెంటిమెంటు ను రగిలించి రాజకీయంగా లబ్దిపొందారు. తెలంగాణ ప్రజలను నమ్మించి గొంతులు కోశారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఆస్తులు సంపాదించారు. మీ బండరాన్ని మా ముఖ్యమంత్రి ఒక్కొక్కటి బయట పెడతున్నారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. మీ అవినీతి అక్రమాలను తెలంగాణ ప్రజల ముందు ఉంచుతున్నారు. మీ జాతిపిత డ్రామాలను ఒక్క దెబ్బతో మా ముఖ్యమంత్రి పటాపంచలు చేశారు. మా సీఎం దెబ్బకు కల్వకుంట్ల కుటుంబం అల్లాడిపోతుంది. తెలంగాణ ప్రజలకు నిజాలు తెలుస్తున్నాయన్న భయంతో కేటీఆర్, హరీష్ రావు తెగ చించుకుంటున్నారు. మామ మెప్పు కోసం హరీష్ రావు మా ముఖ్యమంత్రి పైన నోరు పారేసుకుంటున్నాడు. హరీష్ రావు.. బూతుపిత ఎవరో.. జాతిపిత ఎవరో తెలంగాణ ప్రజలకు తెలుసు. తెలంగాణ ఉద్యమాన్ని అడ్డం పెట్టుకుని , ఆ తర్వాత అధికార అహంకారంతో కేసీఆర్ మాట్లాడిన భాష బయటకు తీయమంటావా..? నీ మామకు జాతిపిత అని మీకు మీరు బిరుదు ప్రధానం చేస్తే తెలంగాణ ప్రజలు కూడా చప్పట్లు కొట్టాలాఅని ప్రశ్నించారు. అత్తారింటికి దారేది సినిమాలో బ్రహ్మానందం భాస్కరా అవార్డు ఇచ్చుకున్నట్లే ఉంది మీ వ్యవహారం. హరీష్ రావు.. ఎక్కువ నోరు పారేసుకోకు. కాంగ్రెస్ కార్యకర్తలు చూస్తు ఉర్కుంటారని నువ్వు భావిస్తే అది నీ అజా&ఘనం అవుతుందని అన్నారు

మారథాన్ ఈవెంట్లలో పాల్గొన్న బండ అనిల్ కానిస్టేబుల్

బండ అనిల్ ను అభినందించిన జిల్లా ఎస్పీ బి.మహేష్ గితే

రాజన్న సిరిసిల్ల : రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినపల్లి మండలంలోని కొత్త పేట గ్రామానికి చెందిన బండ అనిల్ రాజన్న సిరిసిల్ల జిల్లాలో పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నాడు. బండ అనిల్ కానిస్టేబుల్ వివిధ రాష్ట్రాలలో నిర్వహిస్తున్న మారథాన్ ఈ వెంట్లలో పాల్గొని ఎంతో మంది యువ సిబ్బందికి ఆదర్శంగా నిలిచిన బండ అనిల్ ను రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ బి మహేష్ గీతే (ఐపీఎస్) అభినందించారు .ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ గితే మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా ఇటువంటి పోటీలలో ప్రావీణ్యం సంపాదించి,రాష్ట్ర, దేశ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా బండ అనిల్ కానిస్టేబుల్ మాట్లాడుతూ ఈ యొక్క మారథాన్ లో పాల్గొనడానికి ప్రధాన కారణం ప్రతి ఒక్కరూ ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని వయసుతో సంబంధం లేకుండా,జాయిన్ రన్నింగ్ వంటివి చేయాలని ఇలా చేయడం వల్ల ఆరోగ్యానికి శారీరకంగా మానసికంగా ఇంకా మేలు జరుగుతుందని, ముఖ్యంగా యూత్ డ్రగ్స్ కి దూరంగా ఉండాలి.

ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజల అవసరాలకు అనుగుణంగా

వసతులు మెరుగుపరచాలి..జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- ఫిబ్రవరి నెలాఖరుకు సీవరేజ్, టాయిలెట్స్ నిర్మాణ పనులు పూర్తి చేయాలి
- ఔట్ పేషెంట్ సేవలు మెరుగ్గా అందించేందుకు ముగ్గురు డేటా ఎంట్రీ ఆపరేటర్ల నియామకం
- 7 రోజుల వ్యవధిలో లిఫ్ట్ మరమ్మత్తు పూర్తి చేయాలి
- మార్చి 15 నాటికి ఎస్.టి.పి. నిర్మాణం పూర్తి
- ఎఫ్.ఆర్.ఎస్. విధానంలో ఆసుపత్రి సిబ్బంది హాజరు

ఖమ్మం ఫిబ్రవరి 05 మీ వార్త ప్రతినిధి:

ఖమ్మం జనరల్ ఆసుపత్రి ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలందిస్తూ, ఆసుపత్రిలో ప్రజల అవసరాలకు అనుగుణంగా వసతులు మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని ప్రజ్ఞ మీటింగ్ హాల్ లో గురువారం ఖమ్మం జనరల్ ఆసుపత్రి పని తీరు, ఆసుపత్రిలో ఉన్న పెండింగ్ అభివృద్ధి పనులపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. శ్రీజ, మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి ఆసుపత్రి వైద్య అధికారులు, మున్సిపల్, మిషన్ భగీరథ, సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా ఖమ్మం ఆసుపత్రిలో వసతులు మెరుగుపరచాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆసుపత్రిలో పారిశుద్ధ్య నిర్వహణ సిబ్బంది, వైద్యులు అందుబాటులో ఉండటం లేదని, ఫిర్యాదులు వస్తున్నాయని, ఈ పద్ధతిలో వెంటనే మార్పు రావాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

రెండు వారాలకు ఒకసారి ఆసుపత్రి పని తీరుపై ఖమ్మం మున్సిపల్ కమీషనర్ రివ్యూ నిర్వహించాలని అన్నారు. ఆసుపత్రిలోని 10 స్పెషల్ రూమ్ మరమ్మత్తు పనులు మునిసిపల్ కార్పొరేషన్ ద్వారా చేపట్టి 15 రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఎమర్జెన్సీ సమయంలో వినియోగించేందుకు జిజిహెచ్ వద్ద 5 లక్షల రూపాయలు నిరంతరం అందుబాటులో పెడతామని, ఏ విభాగంలో నైనా వైద్య పరికరాలు, యంత్రాలు అవసరం ఉంటే, వెంటనే కొనుగోలు చేయాలని, ఆసుపత్రిలో కోటి 65 లక్షలతో చేపట్టిన టాయిలెట్స్ లను రాబోయే నెల రోజుల వ్యవధిలో 100 శాతం పూర్తి చేసి, టాయిలెట్స్ నిర్మాణంతో పాటు వాటి నిర్వహణకు కూడా చర్యలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రిలో ఆర్.ఎం.ఓ. లను నియమించి పాలన వ్యవహారాలు వారికి అప్పగించాలని కలెక్టర్ సూచించారు. ఎం.సి.హెచ్. లోని సీవర్ లైన్స్, టాయిలెట్స్ పనులు ఫిబ్రవరి నెలాఖరు వరకు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రి ముందు ఉన్న ఖాళీ స్థలంలో ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని కలెక్టర్ తెలిపారు.ఓపి రిజిస్ట్రేషన్ కోసం ప్రత్యేక బ్లాక్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఓపి కోసం 3 డేటా ఎంట్రీ ఆపరేటర్ లను తాత్కాలిక ప్రాతిపదికన నియమించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రిలో లిఫ్ట్ మరమ్మత్తు పనులు పూర్తి కాకపోవడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేసి, 7 రోజుల్లో లిఫ్ట్ పని చేయాలన్నారు. ఆసుపత్రి అవసరాల కోసం ప్రస్తుత వాటర్ సంప్ సరిపోవడం లేదని, మరో 200 కేఎల్ సామర్థ్యంతో కూడిన సంప్ నిర్మించాలని అన్నారు. వర్షా కాలం ముందే ఆసుపత్రి భవనం నుండి ఎక్కడా వాటర్ లీకేజి కాకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. ఎస్.టీ.పి. పెండింగ్ నిర్మాణ పనులను మరొక కాంట్రాక్టర్ తో చేపట్టి మార్చి 15 నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రిలో అవసరమైన ఫైర్ సేఫ్టీ పనులు, సిసి కెమెరాల ఏర్పాటు మార్చి 15 నాటికి ఏర్పాటు చేయాలని కలెక్టర్ మున్సిపల్ కమీషనర్ కు సూచించారు. ఆసుపత్రి వద్ద రోడ్డు పై స్పీడ్ బ్రేకర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన భద్రత ఏర్పాట్లు ఉండాలన్నారు. ఆసుపత్రిలో అవసరమైన అంతర్గత రోడ్లు, ఫుట్ పాత్ తో సహా నిర్మాణ పనులు చేపట్టి నెలాఖరు వరకు పూర్తి చేయాలని అన్నారు. నెలకు 55 లక్షలు ఖర్చు చేస్తున్నప్పటికీ ఆసుపత్రిలో ఆశించిన స్థాయిలో పారిశుద్ధ్యం ఉండటం లేదని కలెక్టర్ అన్నారు. పారిశుద్ధ్య పని తీరు సరిగ్గా లేదంటూ సంబంధిత ఏజెన్సీలకు నోటీసు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పారిశుద్ధ్యం పని తీరు ఇంప్రూవ్ కాని పక్షంలో సదరు ఏజెన్సీ రద్దు చేయాలని డీఎంఈకు లేఖ రాయాలని అన్నారు. ఆసుపత్రిలో ఎఫ్.ఆర్.ఎస్. విధానంలో పారిశుద్ధ్య సిబ్బంది హాజరు నమోదయ్యేలా వ్యవస్థ ఏర్పాటు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎఫ్.ఆర్.ఎస్. హాజరు రిపోర్ట్ ఆధారంగా పారిశుద్ధ్య సిబ్బందికి సంబంధించి జీతాలు చెల్లింపు చేయాలని అన్నారు. బయో మెడికల్ వేస్ట్ డిస్పోజల్ కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

ఫిబ్రవరి 11 నాటికి బయో మెడికల్ ఇంజనీర్ తాత్కాలికంగా నియామకం చేపట్టాలని, ఆసుపత్రి కోసం అవసరమైన సామాగ్రి కొనుగోలుకు అందించిన ప్రతిపాదనలు ఫాలో అప్ చేస్తూ త్వరగా ఆసుపత్రికి చేరేలా చూడాలని, టిఫ్వా స్కానింగ్ ప్రభుత్వ ఆసుపత్రిలో చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

గత 3 నెలలుగా జనరల్ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య తగ్గుతుందని అన్నారు. అత్యంత క్లిష్టమైన హై రిస్క్ కేసులను గాంధీ ఆసుపత్రికి రిఫర్ చేసిన తర్వాత ఆ కేసులను ఫాలో అప్ చేయాలన్నారు.

ఈ సమావేశంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. నరేందర్, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వర రావు, మునిసిపల్ సహాయ కమిషనర్ అనిల్ కుమార్, వివిధ విభాగాల వైద్య అధికారులు, మిషన్ భగీరథ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడెం కార్పోరేషన్ పై ఎర్రజెండా ఎగరాలి.

- సిపిఐ, టిడిపి, ప్రజా సంఘాల కూటమిని గెలిపించండి.
- ఓట్ల కోసం మోనగాళ్లు వస్తున్నారు జాగ్రత్త.
- పూటకో పార్టీ మారే కంత్రీల మాటలు నమ్మకండి.
- కమ్యూనిస్టుల గెలుపుతో అభివృద్ధి వేగవంతం. కూనంనేని.

కొత్తగూడెం ఫిబ్రవరి 05 మీ వార్త: ఈ ఎన్నికల్లో ఘనం విజయాన్ని సాధించి కొత్తగూడెం కార్పోరేషన్ పై ఎర్రజెండా ఎగురవేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎలి కూనంనేని సాంబశివరావు అన్నారు. కార్పోరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఆయన 57 డివిజన్ అభ్యర్థి సహేరా మహ్మద్, 56 విడిజన్ అభ్యర్థి గడ్డం శాంతిప్రియ, 55 డివిజన్ అభ్యర్థి చల్లా భాస్కర్ రావు, 28వ డివిజన్ అభ్యర్థి కోలపూరి ధర్మరాజు, 29వ డివిజన్ అభ్యర్థి మాచర్ల శ్రీనివాస్, 30వ డివిజన్ అభ్యర్థి బ్యాండు దుర్గ, 52వ డివిజన్ అభ్యర్థి బానోత్ కళావతి, 53వ డివిజన్ అభ్యర్థి బండి నర్సింహారావు, 54వ డివిజన్ అభ్యర్థి పల్లపోతు భాగ్యలక్ష్మీ విజయాన్ని కాంక్షిస్తూ విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా డివిజన్ల వ్యాప్తంగా అనూహ్య స్పందన లభించింది. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ.. సిపిఐ, టిడిపి, ప్రజా సంఘాల కూటమిగా పోటీలో ఉన్న సిపిఐ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తాను ఎంఎల్ ఏగా గెలిచిన ఈ రెండేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులు తీసుకొచ్చి మారుమూల ప్రాంతాలను సైతం అభివృద్ధి చేశామని చెప్పారు. ప్రభుత్వంతో మాట్లాడి పెద్ద ఎత్తున నిధులను తీసుకొచ్చి సమగ్రాభివృద్ధిని చేస్తామన్నారు. సిపిఐ కూటమి అభ్యర్థులకు ఓట్లు వేయడమంటే తనకు ఓట్లు వేసినట్లే అని, గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆశీర్వదించినట్లుగానే ఈ కార్పోరేషన్ ఎన్నికల్లో కూడా గెలిపించాలని, తద్వారా మరింత అభివృద్ధి చేసుకునేందుకు వీలుంటుందన్నారు. నిత్యం ప్రజలతో మమేకమై ఉండే సిపిఐకి ప్రజా సమస్యలపై ఎక్కువ అవగాహన ఉంటుందని, అలాంటిది మన అభ్యర్థులే కార్పోరేటర్లుగా ఉండటం ద్వారా ప్రజలకే మేలు చేకూరుతుందని, కంకి కొడవలి గుర్తుకు ఓట్లు వేసి సిపిఐ, టిడిపి, ప్రజా సంఘాల కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ఎన్నికల సమయంలో పూటకో పార్టీ మారుతూ, నిమిషానికో కండువా కప్పుకునే కంత్రీగాళ్లు మీ వద్దకు వస్తుంటారని, కళ్లబొల్లి మాటలు చెప్పిన ఓట్లు దండుకుని ముఖం చాటేస్తారని, అలాంటి వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలు ప్రలోభాలకు లొంగకుండా మంచివారైన సిపిఐ కూటమి అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఎంఎలిది ఏముందిలే, సిపిఐకి ఏముందులే అంటూ కొందరు ఇష్టాను సారంగా మాట్లాడుతున్నారని, తామేప్పుడూ ఎవ్వర్నీ విమర్శించలేదని హితవు పలికారు. కాంగ్రెస్తో సీట్ల సంఖ్య సర్దుబాటు కాని కారణంగా సిపిఐ కూటమి 60డివిజన్ల వ్యాప్తంగా పోటీలో ఉందని, ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షలు, అభిష్టాల మేరకు ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. అనూహ్య స్పందన : డివిజన్ల వ్యాప్తంగా సిపిఐ, టిడిపి, ప్రజా సంఘాలు నిర్వహిస్తున్న ప్రచారానికి అనూహ్య స్పందన లభిస్తోంది. కూనంనేని ప్రచార రథానికి చుట్టూ పెద్ద ఎత్తున ప్రజల గుమిగూడుతూ సిపిఐ జిందాబాద్, ఎన్నికల గుర్తు కంకికొడవలికే మా ఓటు అంటూ నినాదాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా ప్రజలు ఆయన వద్దకు వచ్చిన పలు విషయాలను చర్చిస్తూ తామంతా పాత కాంట్రెడ్ల కుటుంబీకులమే అంటూ చెబుతూ మీకే ఓటు వేస్తామని మాటిస్తున్నారు. ఈ ప్రాంతాలన్నీ అప్పట్లో కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఇచ్చిన కాలనీలే అని ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. దీంతో కూనంనేని మరింత ఉత్సాహంతో ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. ప్రజానాట్యమండలి కళాకారుల డప్పువాయిద్యాలు, స్టెప్పులు ప్రచారానికి చైతన్యాన్ని ఇస్తున్నాయి.ఈ ప్రచార కార్యక్రమాల్లో కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళీ, దుర్గరాశి వెంకన్న, చలిగంటి శ్రీనివాస్, వైఉదయ్ భాస్కర్, భూక్యా దస్రు, కొమారి హన్మంతరావు, కందుల భాస్కర్, గెద్దాడు నగేష్, నెరేళ్ల రమేష్, మునిగడవ వెంకటేశ్వర్లు, మునిగడప పద్మ, వంగా వెంకట్, రమణమూర్తి, నిమ్మగడ్డ వెంకటేశ్వర్లుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

డబ్ల్యూపీఎల్-2026 ఛాంపియన్స్‌గా ఆర్సీబీ

ఉమెన్స్ ప్రీమియర్ లీగ్-2026 విజేతగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు అవతరించింది. గురువారం వడోదర వేదికగా జరిగిన ఫైనల్లో ఢిల్లీ క్యాపిటల్స్‌పై 6 వికెట్ల తేడాతో విజయం సాధించిన ఆర్సీబీ.. రెండో డబ్ల్యూపీఎల్ టైటిల్‌ను ముద్దాడింది. ఈ ఫైనల్ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 203 పరుగులు చేసింది. కెప్టెన్ జెమిమా రోడ్రిగ్స్ కేవలం 37 బంతుల్లో 57 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచారు. ఆమెతో పాటు లారా వోల్వార్డ్(25 బంతుల్లో 44 పరుగులు), చినెల్ హెన్రీ(15 బంతుల్లోనే 35) మెరుపు ఇన్నింగ్స్‌లు ఆడారు. ఆర్సీబీ బౌలర్లలో అరుంధతి, సత్ఘరే, నడైన్ డిక్లార్క్ తలా వికెట్ సాధించారు.

మంధాన మెరుపులు, వోల్ విధ్వంసం

అనంతరం 204 పరుగుల భారీ లక్ష్యాన్ని ఆర్సీబీ కేవలం 4 వికెట్లు మాత్రమే కోల్పోయి 19.4 ఓవర్లలో చేధించింది. ఓపెనర్ గ్రేస్ హ్యారిస్ త్వరగా ఔటైనప్పటికి కెప్టెన్ స్మృతి మంధాన(41 బంతుల్లో 12 ఫోర్లు, 3 సిక్స్‌లతో 87),జార్జియా వోల్ (53 బంతుల్లో 79) విధ్వంసం సృష్టించారు. వారిద్దరూ ఢిల్లీ బౌలర్లను ఉతికారేశారు. వడోదర మైదానంలో బౌండరీల వర్షం కురిపించారు. స్మృతి-వాల్ జోడీ రెండో వికెట్‌కు 165 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పి తమ జట్టును విజయం దిశగా తీసుకెళ్లారు. అయితే వరుస క్రమంలో వాల్, రిచా ఘోష్, మంధాన వికెట్లు తీయడంతో ఢిల్లీ తిరిగి గేమ్‌లోకి వచ్చింది. కానీ 19 ఓవర్‌లో రాధా యాదవ్ ఇచ్చిన క్యాచ్‌ను మిన్ను మణి జారవిడిచింది. ఇందుకు ఢిల్లీ భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. చివరి ఓవర్‌లో ఆర్సీబీ విజయానికి 9 పరుగుల అవసరమవ్వగా రాధా యాదవ్ వరుసగా రెండు ఫోర్లు బాది తన జట్టును ఛాంపియన్‌గా నిలిపింది. కాగా ఢిల్లీ ఫైనల్‌లో ఓడిపోవడం ఇది వరుసగా నాలుగో సారి కావడం గమనార్హం.